ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

05.08.2024 సమయం 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్రాభివృద్ధికి ప్రవాస భారతీయులు ముఖ్యంగా తెలంగాణ వారు దోహదపడాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు.
2. పరిశ్రమలను ప్రారంభించేందుకు ఆసక్తి గల యువతకు ప్రభుత్వం రుణాలు, సదుపాయాలు, మద్దతు అందిస్తుందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రకటించారు.
3. సోమశిల ఆధ్యాత్మిక క్షేత్రాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తున్నట్లు రాష్ట్ర పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు.
4. ప్యారిస్ లో జరుగుతున్న 33వ ఒలింపిక్ క్రీడలను పురస్కరించుకుని కేంద్ర ప్రభుత్వం 4 స్మారక తపాలా స్టాంపులను విడుదల చేసింది.

---------

**CM – NRI's**

రాష్ట్రాభివృద్ధిలో పాలు పంచుకోవాలని ప్రవాస భారతీయులకు ముఖ్యంగా తెలంగాణాకు చెందిన వారికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. రాష్ట్రానికి పెట్టుబడలను ఆకర్షించేందుకు అమెరికా పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి నిన్న న్యూజెర్సీ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ – తెలంగాణలో పెట్టుబడులు పెట్టవలసిన ఆవశ్యకతను గురించి చెప్పారు. పెట్టిన ప్రతి పెట్టుబడి ద్వారా లాభం ఉంటుందని చెప్పారు. తాను ప్రజలకిచ్చిన వాగ్ధానాలకు కట్టుబడి ఉన్నానని ముఖ్యమంత్రి పునరుద్ఘాటించినట్లు ఒక ప్రకటనలో ఆయన కార్యాలయం తెలియచేసింది. నైపుణ్యాలతో అమెరికా సౌభాగ్యానికి కృషి

చేస్తున్న ప్రవాస భారతీయులను ముఖ్యమంత్రి కొనియాడారు. ఇకపై రాష్ట్రంలో కూడా పెట్టుబడులు పెట్టాలని వారిని ఆహ్వానించారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి ఈస్ట్ కోస్ట్ భారతీయ సమాజానికి చెందిన పలువురు నేతలతో సంభాషించారు.

**PN**

**BHATTI**

పరిశ్రమలు ప్రారంభించే ఆసక్తి ఉన్న యువతకు రుణాలు, సదుపాయాలు మద్దతు కల్పించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రకటించారు. ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గం ఎండపల్లిలోని పారిశ్రామికవాడకు ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడుతూ ... పారిశ్రామిక వృద్ధికి యువ పారిశ్రామికవేత్తలకు మద్దతివ్వడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. మహిళా స్వయంసహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలిచ్చేందుకు ప్రభుత్వం ఏఢాదికి 20 వేల కోట్ల రూపాయలను మంజూరు చేస్తుందన్నారు. ప్రాజెక్టు నివేదికలు, బ్యాంకు రుణాలు, మార్కెటింగ్ సదుపాయాలు కల్పించడం ద్వారా పారిశ్రామిక రంగంలో వారికి ప్రభుత్వం మద్దతు ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమాన్ని మధిర నియోజకవర్గం నుంచే ప్రారంభిస్తామన్నారు. వ్యవసాయం, పరిశ్రమలు, సేవా రంగాలు అభివృద్ధి వల్ల సమాజానికి మేలు కలుగుతుందన్నారు. మధిరలో పారిశ్రామిక వాడ ఏర్పాటు చిరకాల కలగా ఉందని, అందుకే 55 ఎకరాల్లో ఈ పారిశ్రామిక వాడ నిర్మాణం కోసం 44 కోట్ల రూపాయలు కేటాయించినట్లు ఉపముఖ్యమంత్రి చెప్పారు.

**PTC / KMM**

**JUPALLY**

ఆధ్యాత్మిక క్షేత్రం సోమశిలను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయడం జరుగుతుందని రాష్ట్ర పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ నియోజకవర్గం సోమశిలలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛదనం – పచ్చదనం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని ఆయన ఒక మొక్కను నాటారు. ప్రతి ఒక్కరూ మొక్కను నాటి చెట్లు పెంచాలని, చెట్లు కేవలం పచ్చదనం ఇవ్వడమే గాక, గ్రామాలు, పట్టణాలు పరిశుభ్రంగా

ఉండటానికి దోహదపడతాయన్నారు. ప్రభుత్వ కార్యాలయాలు, జంక్షన్లు, రోడ్ల పరిశుభ్రతపై దృష్టి సారించాలని, మరుగుదొడ్లు లేని ఇళ్ళను గుర్తించాలని, వ్యర్థాలను సేకరించి సెగ్రిగేషన్ షెడ్లకు పంపాలని ఆయన అధికారులను ఆదేశించారు.

**PTC / NK**

Mulugu district

ప్రతి ఒక్కరూ మొక్కలను నాటడంతోపాటు వారి పరిసరాల పరిశుభ్రత పాటించినప్పుడే ఆరోగ్యంగా ఉంటామని పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి ధనసరి అనసూయ అన్నారు. ఈ రోజు స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా ములుగు జిల్లా కలెక్టర్ దివాకర్ తో కలిసి పర్యటించిన మంత్రి  పలు మండలాల్లో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా తునికాకు సేకరణ కార్మికులకు బోనస్ డబ్బుల చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వారి పరిశుభ్రతతో పాటు పరిసరాల స్వచ్ఛదనం పాటించి మొక్కలతో పచ్చదనాన్ని పెంచినప్పుడే ఆరోగ్య సమాజం ఏర్పడుతుందని అన్నారు.

PTC, ములుగు

**BRS**

పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలను అనర్హులుగా ప్రకటించే చట్టపరమైన  చర్య కోసం  బిఆర్ఎస్ పార్టీ రాజ్యాంగ నిపుణులను సంప్రదిస్తోంది. కొత్త ఢిల్లీలో ఈరోజు ప్రముఖ న్యాయవాదులు, రాజ్యాంగ నిపుణులతో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ తారక రామారావు సంప్రదింపులు జరిపారు. మణిపూర్ అసెంబ్లీ ఎమ్మెల్యేల కేసుతో పాటు పలు కేసుల్లో సుప్రీంకోర్టు ఇచ్చిన ఫిరాయింపుల వ్యతిరేక తీర్పుల గురించి బిఆర్ఎస్ బృందానికి తెలియచేసినట్లు ఆ పార్టీ రాజ్యాంగ నిపుణుడు సుందరం ఒక ప్రకటనలో తెలిపారు. అనర్హులైన ఎమ్మెల్యేలపై స్పీకర్ సుదీర్ఘకాలం  పాటు నిర్ణయం తీసుకోకుండా ఉండరాదని ఆయన అన్నారు.

**PN**

**SUSPENION**

దొంగతనం కేసులో ఒక దళిత మహిళను శారీరకంగా హింసించిన షాద్ నగర్ పోలీస్ స్టేషన్ డిటెక్టివ్ ఇన్ స్పెక్టర్ రామిరెడ్డిని, మరో 5గురు పోలీసు కానిస్టేబుళ్ళను సైబరాబాద్ పోలీసులు కమీషనరేట్ ఈరోజు సస్పెండ్ చేసింది. రామిరెడ్డిని సస్పెండ్ చేసి సైబరాబాద్ హెడ్ క్వార్టర్స్ కు ఎటాచ్ చేశారు. ఈ ఘటనపై విచారణ జరపడానికి షాద్ నగర్ ఏసీపీ వెంకటస్వామిని నియమించినట్లు సైబరాబాద్ పోలీస్ కమీషనర్ అవినాష్ మహంతి చెప్పారు. విచారణ నివేదిక అందినతర్వాత సస్పెండయిన పోలీసులపై తదుపరి చర్యలు తీసుకోనున్నారు.

**PN**

**KGBV**

కేజీబీవీ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు భోజనం అందించాలని, అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు హెచ్చరించారు. పెంట్లవెల్లి కేజీబీవీలో కలుషిత ఆహారం తిని - విద్యార్థినులు అనారోగ్యానికి గురైన సంఘటనను మంత్రి జూపల్లి తీవ్రంగా పరిగణించారు. దాంతో ఈరోజు కొల్లాపూర్ నియోజకవర్గంలోని ఓ ఫంక్షన్ హాల్ లో కేజీబీవీ పాఠశాలల విద్యార్థినులు, బోధన, బోధనేతర సిబ్బందికి జరిగిన అవగాహన సదస్సులో కలెక్టర్ సంతోష్ తో కలిసి మంత్రి పాల్గొని మాట్లాడుతూ అధికారులకు గట్టి హెచ్చరిక చేశారు.

**PTC, Nagar Kurnool**

**STAMPS**

ప్యారిస్ లో ప్రస్తుతం జరుగుతున్న 33వ ఒలింపిక్ క్రీడలను పురస్కరించుకుని కేంద్ర కమ్యూనికేషన్ల శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా, యువజన వ్యవహారాలు, క్రీడల శాఖ మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవీయలు కలిసి ఈరోజు కొత్త ఢిల్లీలో నాలుగు స్మారక తపాలా బిళ్ళలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో 10 మీటర్ల ఎయిర్ పిస్తోల్ మిశ్రమ బృంద పతక విజేత సరబ్ జ్యోత్ సింగ్, స్టీపుల్ ఛేజ్ అథ్లెట్ సుధాసింగ్, మాజీ క్రికెటర్ ఆకాష్ చోప్రాలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. జావెలిన్ త్రో, ఫీల్డ్ హాకీ, సెయిలింగ్, టేబుల్ టెన్నిస్ లను

ప్రతిబింబిస్తూ ఈ స్టాంపులు విడుదలయ్యాయి. కాగా ఈ సందర్భంగా డాక్టర్ మన్సుఖ్ మాండవీయ మాట్లాడుతూ దేశంలో ఖేలో ఇండియా వంటి పలు కార్యక్రమాల ద్వారా ప్రభుత్వం క్రీడా ప్రతిభను ప్రోత్సహిస్తోందని అన్నారు.

**NSD**

పారిస్ ఒలింపిక్స్

ప్యారిస్ లో జరుగుతున్న ఒలంపిక్స్ 2024 ను సందర్శించేందుకు ఒక రాష్ట్రం నుంచి ఒక అధికార బృందం ఈరోజు బయలుదేరి వెళ్ళింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ కే శివసేనారెడ్డి నేతృత్వంలోని ఈ బృందంలో ప్రభుత్వ క్రీడల సలహాదారులు జితేందర్ రెడ్డి, శాసనమండలి సభ్యులు మహేష్ కుమార్ గౌడ్, స్పోర్ట్స్ అథారిటీ ఉపాధ్యాయుడు, ఎండి సోనీ బాలాదేవి, పోలీసు అధికారి ఎన్. ప్రకాష్ రెడ్డి, కేంద్ర మాజీ మంత్రి ఎస్ వేణుగోపాలాచారి, ఎం రవీందర్ రెడ్డిలు ఉన్నారు. క్రీడా స్టేడియాల సందర్శన, ఒలంపిక్స్ పోటీలకు చేసిన ఏర్పాట్లు, భవిష్యత్తులో ఒలంపిక్స్ నిర్వహణకు ఉన్న అవకాశాల పరిశీలన, వివిధ దేశాలు క్రీడల్లో అభివృద్ధి సాధించడానికి అనుసరిస్తున్న విధానాలు, వివిధ దేశాలు ముందంజలో ఉండడానికి దోహదం చేస్తున్న కారణాలు ,తెలంగాణలో అత్యుత్తమ క్రీడా విధానాన్ని తీసుకురావడానికి ఈ క్షేత్రస్థాయి పర్యటన చేపట్టాలని ప్రభుత్వం భావించినట్లు తెలుస్తోంది.

PN

**వరంగల్**

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్రభుత్వం పర్యావరణ పరిరక్షణకు తలపెట్టిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలని మంత్రి కొండా సురేఖ పిలుపునిచ్చారు. స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా ఈరోజు గ్రేటర్ వరంగల్ మునిసిపల్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయం వద్ద కొండా సురేఖ, నగర మేయర్ గుండు సుధారాణి, వరంగల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ కడియం కావ్య, పురపాలక

పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి  దాన కిషోర్, హన్మకొండ, వరంగల్ జిల్లా కలెక్టర్లు తదితరులతో కలిసి ర్యాలీని ప్రారంభించారు.

**వరంగల్ జిల్లా పి టి సి**

మంచిర్యాల జిల్లా...

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణం మున్సిపాలిటీ లో  మున్సిపల్ చైర్మన్ జక్కుల శ్వేతా ఆధ్వర్యంలో పట్టణం లో స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమం ప్రారంభించారు..పాత మున్సిపాలిటీ కార్యాలయం నుండి కాంట చౌరస్తా వరకు అవగాహన ర్యాలీని చేపట్టారు..ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ  5 రోజుల పాటు జరిగే స్వచ్ఛదనం -పచ్చదనం కార్యక్రమంలో  పలు  కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని  అన్నారు.

ptc

**పెద్దపల్లి**

స్వశక్తి రుణాలతో మహిళలు ఆదాయ వనరులు సృష్టించాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్  కోయ శ్రీహర్ష పేర్కొన్నారు. మైక్రో ఎంటర్ప్రైజెస్ విస్తరణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈరోజు ఇందిరా మహిళా శక్తి ప్రోగ్రాం పై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ - రాబోయే ఐదు సంవత్సరాలలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మహిళా సంఘాలకు దాదాపు లక్ష కోట్ల రూపాయల రుణాలు అందజేసి ఆర్థికంగా వారిని బలోపేతం చేయడానికి ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాన్ని రూపొందించిందని అన్నారు.

**పీటీసీ, పెద్దపల్లి**

**ALL INDIA RADIO : HYDERABAD**
**REGIONAL NEWS BULLETIN 5th August , 2024**

**SDP : HR** **PAGE NO: 01**

**BHATTI:** Deputy Chief Minister Bhatti Vikramarka Mallu announced that the government will provide loans, facilities, and support to youth interested in starting